
# కండూతి

"సీతాదేవి"

వేణుగోపాలం చిన్నగా లేచి ఇంటిపట్టున కూర్చుంటే పోయేది. కాని వేణుగోపాలం కూర్చోలేదు. ఏదో వ్యాపకం లేనిదే అతనికి తోచదన్నట్లు దేంట్లోనో తలదూర్చి బాధపడ్డాడు చివరన, ఇతరుల వద్దన్నా. ముందే చెప్పాడు వాళ్ళ తండ్రి రఘుపతి. "అబ్బాయీ! గ్రామీణ వ్యవహారాలు నీకు తెలియవు. ప్రజాసేవ అంటే కాదూ, బొంగరమూ లేని గోచీపాత రాయళ్ళకు చెల్లిందికాని నీకూ, నాకూ కాదు. పైగా ప్రజాసేవను, ప్రజా సేవకులను అర్థం చేసుకోలేని ఈ రోజుల్లో ప్రసిడెంటుకు పోటీచెయ్యడం గ్రామోద్ధరణకు అట్టి సేవకుడు స్వచ్ఛంధ సేవకుడు అని ఎవరూ అనుకోరు. రత్నాలు చెట్టును దులుపుకొని, సంచుల్లోకి ఎత్తుకుందామని వచ్చాడనుకుంటారే గాని. పైగా ఈ విషయం వదిలై. మనకి ఇంతో, అంతో ఉంది. ప్రతీ చందావిషయానికీ, నీవు మార్గదర్శకుడవు కావాలి. నువ్వు చదువుకున్నవాడివి. తెలియని కుఱ్ఱవాడివి కాదు నేను చెప్పడానికి. ఒకమాట: "రంగంలోకి దూకే ముందు ఆలోచించీ మరీ దూకు," అని హెచ్చరిక చేశాడు వేణుగోపాలాన్ని. తండ్రి చెప్పవలసినమాట, సందేశం పూర్తి అయ్యింది. ఇక ఏం చేయవలసింది వేణుగోపాలం నిర్ధారణ చేసుకోవాలి. వేణుగోపాలం ఆలోచించసాగాడు....

నిశ్శబ్దాన్ని పటాపంచలంచేస్తూ, రోడ్డుమీదనుంచి పుట్టిన గలగలధ్వని క్రమంగా వీధిమెట్లెక్కి కటకటాల హాలులో ప్రవేశించి ఆగింది. అది వెంకట్రామయ్యగారి నవ్వు! ఆయన ప్రతీచిన్న విషయానికీ పెద్దనవ్వు నవ్వుతాడు. ఒకమాటు ఆయన్ని చూసినవారు ఎంత తేటతెల్లమైనవాడూ ఇట్టే చెప్పగలరు. ప్రతివిషయాన్నీ ఉదాసీనతగా స్పృశించిదూరాన వదిలేస్తారు.





ఏకాంతము

—చిత్రకారుడు: వీరిశెట్టి అచ్యుతరావు, పుల్లేటికుర్రు]

# ★ కండూతి ★

ఆయన చిత్రమయినమనిషి. కాని ఆయన 'విలన్'గా కనిపించినా, కాదని తెలుసుకుంటారు ఎప్పుడో ఒకప్పుడు. గ్రామంలో జరిగే ప్రతి చైతన్యానికి, అలజడికీ, కర్త ఆయనే. ప్రతివిషయానికీ ఆయన సంధానకర్త. ఈ వెంకట్రామయ్యగారే ఏదో యాదాలాపంగా వేణుగోపాల్ రావుకు, ప్రెసిడెంటు ఎలక్షన్ల విషయం ఊదాడు. అదైనా పెద్దగా వేణుగోపాలరావుని ఉండమనికాదు. బలవంతం చేయ్యలేదు; ప్రోత్సహించనూలేదు. ఊరికేనే అన్నాడు. "ఈసారి కూడా రామన్న పోటీచేస్తున్నాడు. ఏమిటీ ద్వంద్వప్రభుత్వం?' అని కొప్పడ్డాడు. వేణుగోపాలరావు శ్రద్ధగా వింటున్నాడు. గలగలమని నవ్వుతూ..."ఏంరా అబ్బాయి! ఏమిటాలోచిస్తున్నావ్. నువ్వుగానీ పోటీ చేస్తావేం? మాయఖర్మ!" వేణుగోపాలరావు ఏసమాధానమూ ఇవ్వలేదు. 'ఆఁ ఆఁ' అంటూ రావిచెట్టువైపు నడిచాడు. వెంకట్రామయ్యగారు రెండుచేతులూ గబగబ ఆడిస్తూ చరచర నడిచారు.

తండ్రి చెప్పిన మాటలు ఆకళింపు చేసుకోడానికి ప్రయత్నిస్తున్న సమయంలో మళ్ళీ వెంకట్రామయ్యగారు వచ్చారు. 'ఏమిటి బావా! విశేషాలు?' అంటూ. రఘుపతిగారు కూడా సరదాగా ఉంటేవారే. వెంకట్రామయ్యగారు వచ్చారంటే. కాని ఆయన ముఖభావం వెంకట్రామయ్యగారికి అర్థంకాక "ఏమిటలావున్నావ్?" అన్నారు. అపుడు రఘుపతిగారు సావధానంగా కూర్చొని, తాటాకుముక్క చీలుస్తూ చెప్తున్నాడు. వేణుగోపాలరావు వింటూనే ఉన్నాడు వీధివానుకున్న గదిలోకూర్చొని. "మనఊరి వ్యవహారం నీకు తెలియదా! కోడిగుడ్డుకు వెంట్రుకలు లెక్కబెట్టేరకం మనఊరి ప్రజలంతా! పోనీ అదలావుంచు. నాలుగు వేళ్ళూ నోట్లోకి వెళ్ళినవాణ్ణి చూసి అసూయపడే ఈరోజుల్లో, మనం, ఏ విషయంలోనూ తలదూర్చకూడదంటాను. ఇంకా వాడికేం తెలియదనుకో! కుఱ్ఱవాడు. ఆఁ, రామన్నతో పోటీచేస్తాట్ట మనగోపాలం!"

ఇంతవరకూ కథ అర్థంఅవక తికమకగా సందిగ్ధంగా పడిఉన్న వెంకట్రామయ్యగారికి అర్థంఅయి పెద్దపెట్టున నవ్వాడు. ఆయననవ్వు అపుడు మరీ విచిత్రంగా ఉంది. డబ్బాడుగవ్వలు గచ్చునేలమీద ఒలకబోసినట్లుంది. రఘుపతిగారు విస్తుబోయారు. గదిలోని వేణుగోపాలం గుటకమింగాడు!

"హార్నీ! ఎంతపనిచేసాడూ! వేళాకోళానికికూడా మాట్లాడకూడదా ఏమిటే, వాడితో?...ఊఁ! భలేవాడులే. ఊరికే అన్నాను రఘుపతీ, మనవాడితో, రామన్న మళ్ళా నిలబడుతున్నాట్ట, ఏమిట్రా, ఈ ద్వంద్వప్రభుత్వం అన్నాను. అదోలావింటున్నాడు ఆకాశంవంక చూస్తూ, ఏం నువ్వు నిలబడ్డావేమిట్రా అన్నాను. అపుడేం మాట్లాడలేదు. ఏంరా...వేణూ" అని బిగ్గరగా అరిచాడు వెంకట్రామయ్యగారు.

వేణుగోపాలరావు ప్రక్కగదిలోనే ఉన్నా పలకలేదు. "అలా బయటికి పోయాడేమో లే."అని రఘుపతి అంటే వేణుగోపాలరావు కళ్ళు మూసాడు. "బ్రతికాను అన్నట్లు. వెంకట్రామయ్యగారు సావధానంగా కూర్చుంటూ, అతి నింపాదిగా రఘుపతివంక అదోలా చూస్తూ... "కానీ, వాడు నిలబడితే నష్టమేమిటి? వాడిని నిలబడమని కాదు నేను చెప్పేది. ఏమిటి? ఈ ద్వంద్వప్రభుత్వం?...అంతే..."

వేణుగోపాలరావు చెవులు చేటలు చేసుకు వింటున్నాడు. "నువ్వుకూడా అలా అంటావేం బావా! రామన్న ఎవడితోత్రో అని వాణ్ణి తప్పించడానికి మనం బురద పులుముకుంటామా! వాడి అంతస్తులో తూగే ఇంకో వాణ్ణి పెట్టు. వాడితో పోటీ చేయడానికి బి. ఏ. చదివిన వాడికి చిన్నతనం కాదా!"

"అది వాడికి తెలియవలసిన విషయం.

నీవు కాదు చెప్పవలసింది. నేనుకూడా చెపుతాను. సరేవస్తాను." అంటూ చకచక నడిచాడు వెంకట్రామయ్యగారు.

రఘుపతిగారికి ఒక్కడే కొడుకు. వారి కుటుంబానికి సరిపడే ఆస్తిఉంది. ఆ ఊళ్ళో కాస్త ఉన్నవారిలో లెక్క వారు. వేణుగోపాలరావు బి. ఏ. ప్యాసయినా ఉద్యోగం చేయవలసిన అవసరం కనపడలేదు. పైగా రఘుపతిగారు వేణుగోపాలరావునీ, ఊరినీ విడచివుండలేరు. రెండూ కూడా ఆయనతో ఉండాలి. అంచేత వేణుగోపాలరావు ఉద్యోగం తలపెట్టడానికి వీలులేకపోయింది ఉద్యోగరంధి మొదట వేణుగోపాలరావుకు కలగనే లేదు. మొదటి ఒకటి రెండు సంవత్సరాలు బాగానే ఉంది అనిపించింది కాని తర్వాత క్రమంగా "ఇలా ఉండడమేమిటికి?" అనిపించింది. వెంకట్రామయ్యగారు చెప్పిన నాటినుంచి ప్రెసిడెంటుగా ఉండడం తనకు కాలక్షేపం, గౌరవమూ కూడా అనుకున్నాడు. దానిమీద అప్పటినుంచీ మనసుపోయింది.

రఘుపతిగారు కొడుకును కాదని ఏపనీ చేయరు. చేయలేడు కూడా. ఆయనకు తెలుసు. పైగా వేణుగోపాలంమీద పూర్తి నమ్మకం ఆయనకుఉంది. వేణుగోపాలరావు కూడా తండ్రిని మనసులో పెట్టుకొనే మసులుతాడు.

వేణుగోపాలరావు కూడా విషయాన్ని తనలో తాను తర్కించుకున్నాడు. తన తండ్రి చెప్పినమాటలో కొంతనిజం లేకపోలేదు. కాని తను ప్రెసిడెంటుగా ఉండడంవల్ల ఏమంత ప్రమాదం ఉండదని అతను భావించాడు.

ఈ విషయాన్నే తిరిగి మరోకమాటు హెచ్చరించాడు. "ఒకమాటు తప్పటడుగు వేసే జీవితమే తల్లక్రిందు లౌతుంది. పొంగుతున్న పాలను ఊదాలి. ఊదకపోతే నష్టం నీకు తెలుసు. మిడిమిడి జ్ఞానంలో ఉన్న నీ ఆలోచనలకు కొంచెం నిదానం కల్పించడం, రూపురేఖలు దిద్దడం బాధ్యతనాది. నువ్వు ప్రజానురంజకుడవు కావడం నాకు ఇష్టమేకదా! కొడుకు గొప్పవాడుకావడం ఏతండ్రికి ఇష్టంఉండదు? కొడుకు పలీ కొటబోతున్నాడంటే ఏతండ్రి సహించగలడు?... దేనికైనా కాస ముందుకు తొంగిచూడ్డం మంచిది. పాతను నెమరుకు తెచ్చుకుంటూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతాన్ని ఎదుర్కొనడం మంచిది. మనమీద, ఇప్పుడు, ఈ ఊరిలో ఏఒక్కరికీ చెడ్డఅభిప్రాయంలేదు. దానికి కారణం...మనం ఉండదగిన దూరంలో ఉన్నాంగనకనే. అలా కాకుండా మనం కూడా, ఊళ్ళోవాళ్ళతో ఏకమైతే... వాళ్ళకీ మనకీ తేడా ఏమిటి?... ఏముంది. ఆ గోప్యం ఉంచుకోవడంలోనే ఉంది. నువ్వి పదవికి పోటీచేయడంవల్ల కతులు కొని తెచ్చుకోడమవుతుంది. ఏమయినా నేను సూటిగా చెప్పాలంటే, నాకు ఇష్టంలేదు."

వేణుగోపాలరావుకు తండ్రి మాటలు చాలా "జనరలైజ్డ్" గా ఉన్నాయిగాని సూటిగా మాత్రం లేవు. ఏదో వాదస్తంగా మాట్లాడతాడు. అంతే అనుకున్నాడు వేణుగోపాలరావు. అదే అన్నాడు తండ్రితో "నువ్వు అనవసరంగా భయపడుతున్నావు నాన్నా! ఇది ఏ విధంగా కతులకు, జీవిత సమస్యలకు ఎక్కుపోతుందో నాకు అర్థం కాకుండా ఉంది. అయినా ఆలోచించి ఏ విషయమూ నిర్ధారణ చేస్తాను."

రఘుపతి మామూలుగా అన్నారు. "సరే, ఆలోచించి చేయి, చెప్పవలసింది నేను చెప్పాను. తర్వాత నీ ఇష్టం."

వేణుగోపాలరావు ఈ విషయంలో చాలాసేపు బుఱ్ఱ పాడుచేసుకొన్నాడు. ఎటూ నిర్ధారణ చేసుకోలేకపోయాడు. తండ్రి చెప్పిన విషయాలు వింటే "వద్దూ" అనుకుంటాడు. వేరేగా ఆలోచిస్తే "పోయిందేముంది" అనిపిస్తుంది. అలా వీధిలోకి వెళ్ళిపోయాడు.


చిత్రం!! గోడలకు చెవులుంటాయంటారు. ఇదేనేమో! ఆశ్చర్యం!! విషయం చాలా దూరం పోయిందనుకున్నాడు. ప్రెసిడెంటుకు పోటీ చేసేది, చేయనిదీ ఇంకా తాను తేల్చుకోకపోయినా ఊరంతా ప్రాకిపోయింది వేణుగోపాలరావు పోటీ చేస్తున్నాడని!

వేణుగోపాలరావు తప్పక నిలబడవలసిందని, అధైర్యమేమీ పడవద్దని, వేణుగోపాలరావు ప్రెసిడెంటుగా ఉండడం ఊరు అదృష్టం అని, వేణుగోపాలరావు ఎన్నికల్లో నెగ్గడం తథ్యమని, ఆవిషయం తమకు వదిలి చూస్తూఉండమని పదిమందీ అన్నారు. వేణుగోపాలరావు ఉప్పొంగిపోయాడు. దిగ్భ్రమతో కాస్సేపు ఉన్నప్పటికీ, రఘుపతిగారు కూడ, తమకు ఇంత అండ వెనక ఉందని అనుకోలేదు. వేణుగోపాలరావు తను ముందుకు పెడుతున్నట్లు అనుకున్నాడు. రఘుపతిగారు, క్షణం, గాలిపాటుకు ఊగి, తెప్పరిల్లి, గోపాలరావు పోటీచేయడం మంచిదికాదనే భావనను తిరిగి తెచ్చుకున్నారు.

ఉదయమే వేణుగోపాలరావు వెంకట్రామయ్యగార్ని కలుసుకున్నాడు. ఆయన, వేణుగోపాలరావును చూడ్డంతోటే గలగల మనినవ్వుతూ "అరి పిడుగా! అప్పుడే ప్రోపగెండా దాకా పోయిందే వ్యవహారం" అన్నారు. వేణుగోపాలరావు ఉత్సాహంగా నవ్వును పెదిమలతో అణిచిపెట్టుకుంటూ "ఇంకా నేను నిలబడేదీ, నిలబడనిదీ నిర్ధారణచేసుకోకుండానే, ఓటు నాకే నంటూ పోస్టర్లుఅంటించబడ్డాయి. చిత్రంగా లేదండీ! ఎందుకో నాకూ అనిపిస్తూంది భయం


ధర తగ్గింపు

రకాలకు కొత్తగా చేర్చిన
ఈ రేడియోను
ప్రతివారు కోరుతారు.



G.E.C.

బి. సి 5541-ఏ 6 వాల్వులు
బ్యాండ్ స్ప్రెడ్ ఏసి రేడియో

రూ: ~~515~~ 475

12 నెలలు గ్యారంటీతో

ఇతర మోడల్సు కూడా దొరకును.

నెలసరి వాయిదాలమీద కూడ సప్లయి చేయబడును.

వైర్‌లెస్ సేల్స్ & సర్వీస్ కంపెనీ,

ఫోన్: 86506 — 1/11-ఏ, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2. — గ్రామ్స్: RADSALES

—: ఇంకను దొరుకుచోట్లు :—

బ్రాంచీలు:
చెర్రీరోడ్డు, (మునిసిపల్ కాలేజి ఎదురుగా) సేలం.
28, గవర్నమెంట్ హాస్పిటల్ రోడు, వేలూరు.
18/191, బెసెంట్ రోడ్, గాంధీనగర్, విజయవాడ.

# ★ కండూతి ★

కూడా వేస్తోంది ఊరితరంగం అంతా చూస్తే!

"మొదట్లో అలానే అనిపిస్తుంది. అయినా చూడు అబ్బీ! ఇది నీ సొంత వ్యవహారం కాదు. ఒక మాటు అవును అనడానికీ; మరో మాటు అది కాదు అనడానికీ. 'పోస్టర్లు' దాకా వెళ్లిన వ్యవహారం బాగ వియ్యి."

"నాన్నకు ఇష్టం లేదు."

"అది మొదటే తెల్సు నాకు... నాన్న మాత్రం ఏమంటాడులే. నేచెపుతాగా. నీవ్యవహారం నీవు చూసుకో. మరేం భయం లేదు పోరా ప్రెసిడెంటూ!" అని పకపక మన్నారు.

వేణుగోపాలరావు కూడా నవ్వుతూ వీధి మెట్లను రెండుఅంగల్లో ఊరికి వీధినపడ్డాడు.

రావిచెట్టు దాటి సందు తిరగపోతుంటే "వేణుగారూ" అని కేక వినబడ్డది. వెనక్కు తిరిగాడు. కేక వేసినది రామన్న. వేణుగోపాలరావు ఆశ్చర్యపోయాడు. ఎదుటి అభ్యర్థికి తనతో మాట్లాడవలసిన అవసరం ఏముంటుంది? రావిచెట్టు క్రింద కూర్చోడానికి వీలుగా ఇటికలతో చుట్టూ దిమ్మ కట్టారు. ఆ చీడిమీద సుబ్బారెడ్డి కూడా కూర్చున్నాడు యాదాలాపంగా పొగాకు లోంచి కాడల్ని వేరుచేస్తూ. రామన్న సుబ్బారెడ్డి తొత్తు అంటాడు. ఇంతవరకూ రామన్న ఊరికే ప్రెసిడెంటు; ఏలుబడి అంతా సుబ్బారెడ్డిది. చైతన్యం, ఆట ఆడించేది, రూపకల్పన చేసేది సుబ్బారెడ్డి. రామన్న వెనక దాగిఉన్న సుబ్బారెడ్డి అనుక్షణమూ బయల్పడుతూనే ఉంటాడు. ఇది అందరికీ కష్టంగానే ఉంది. సుబ్బారెడ్డికి ఎదురొడ్డి ఎవ్వరూ ఏమీ చేయలేరు. రామన్న పెద్దచెట్టు నీడను బ్రతికే చిన్న మొక్కలా ఉంటాడు. మరి సుబ్బారెడ్డి ఎందుకు పోటీ చేయరాదూ? ఈ గొడవ అంతా దేనికీ? అని డొంక తిరుగుళ్ళు తెలియని వేణుగోపాలరావు అనుకోవడం అనుకోగలిగాడుగాని అందులోని అంతరార్థం ప్రతి ఒక్కరికీ తెలుసు. బి. ఏ చదివిన వేణుగోపాలరావుకు తెలియదంటే, అతనుకు, బాహ్యవిషయాలు బాగా తెలుసు ఏమోగాని గ్రామీణ వ్యవహారం అతనికి తెలియదనే అనాలి. కాని, రామన్న సుబ్బారెడ్డి ప్రభుత్వమును సంక్షిప్తంగామాత్రం అర్థం చేసుకున్నాడు వేణుగోపాలరావు.

"ఏం.. పిలిచావు రామన్నా!" అతి నింపాదిగా అన్నాడు వేణుగోపాలరావు.

"ఏటి బాబూ! వ్యవహారం పొనదూరం పోయింది. ఎవరికీ చెప్పకుండానే గోడలమీద చీటిముక్కలు అంటించబడ్డాయి!"

"నాకు తెలియదు." నిజంగా వేణుగోపాలరావుకు తెలియదు. వింతఅయిన నిజం అబద్ధంలా ఉంటుందని వేణుగోపాలరావుకు తెలియదు. సుబ్బారెడ్డి తుపుక్కున ఉమిసి, కసుక్కున నవ్వుతూ "చదువుకున్నవారి పనులు నీకూ తెలియవు, వారికీ తెలియవ్ రామన్నా...ఏం వేణుగారూ," అని కోరగా చూసాడు వేణువైపు. వేణుగోపాలరావు సుబ్బారెడ్డి చూపుల్ని సూటిగా ఎదుర్కొన్నాడు. సుబ్బారెడ్డి చూపులు ఓడి వెనక్కు మరిలాయి. వేణుగోపాలరావు సుబ్బారెడ్డిని చూసే కోపం పెల్లుబికింది. అసహ్యతను, అతని మొహాకవళికలు ప్రదర్శించాయి. కోపంతో కూడిన శాంతంతో అతి నింపాదిగా అన్నాడు రామన్నతో...

"అవును రామన్నా. నేను కూడా పోటీ చేస్తున్నాను."

"పోటీకి రాకండి. ఎందుకుబాబూ! ఇదేదో పెద్దపట్నం అనుకున్నారా? మీకున్నది చాలదా?"

"రామన్నా" వేణు బాధగా, నొక్కి, కోపంగా అన్నాడు.

"అవును. ఇదైనా...మీ నాన్నగారి మొహంచూచి... చెపుతున్నాను" అంటూ సుబ్బారెడ్డివైపు చూసాడు - సుబ్బారెడ్డి ఇదేమీ పట్టనట్లు పుగాకుపాయల్ని బొంతుగా చుట్టుతున్నాడు. కాని మెదడంతా చకచక పనిచేస్తోంది.

"అంటె ... బెదరిస్తున్నావా?" వేణు కళ్ళలో కోపం చెలరేగుతోంది!

"మా మాటలు అలానేఉంటాయి వేణుగారూ! ఒక్కమాట చెపుతాను వింటారా! బి. ఏ. ప్యాసయ్యారు. ఏదైనా పెద్దదానికి పోటీచేయండి. రైతో డితోటి మీకు పోటీ ఏంటి?" అని లౌకికం, రాజకీయనీతిని వెలగబెటాడు సుబ్బారెడ్డి.

"పోనీలే సుబ్బారెడ్డి! నీకు చేతనైంది చేసుకో!"

"అది ముందు చెప్పడానికే కేక వేస్త. మీకుమల్లే చాటుమాటు వ్యవహారాలు మాకు కిట్టవ్" అన్న సుబ్బారెడ్డిని వేణుగోపాలరావు తీక్షణంగాచూసి, 'చట్' మని తల త్రిప్పి చరచర నడిచాడు ఇటివైపు.

వేణుగోపాలరావు మనస్సు పాడైంది. ఎన్నికలరోజు దగ్గరపడ వస్తోంది. రఘుపతిగారు వస్తూ మామూలుగా "ఏంచేసావ్?" అన్నారు.

వేణుగోపాలరావు జవాబుచెప్పడానికి తికమకపడ్డాడు. ఒక మూల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంకా తను ఇదమిద్ధంగా ఏమాటా చెప్పలేని సందిగ్ధంలో ఉన్నాడు. తండ్రి చెప్పిన మాటలు స్పష్టంగా జ్ఞాపకం ఉన్నాయి. రామన్న సుబ్బారెడ్డులు ఎదర నిలబడినట్లు అనిపించింది. కత్తులు కొని తెచ్చుకోవడం లేదుకదా! సుబ్బారెడ్డితో పంతం పోవడం ఏమంత మంచిదికాదు. ఒకవేళ, ఖర్మకాలి, తానే ఈ ఎన్నికలో పరాజితుడైతే, చెప్పేది ఏమీ ఉండదు ఇంక. కలిసిరాదు సరికదా కక్షలు మిగులుతాయి. నెగ్గినా సుబ్బారెడ్డి "పోనిమ్మని" ఊరుకుం

(47- వ పేజీ చూడండి)




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన దర్యనుగురించిన్నీ నీవు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పువ్వుయొక్క పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ, వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# ★ కందూతి ★

(16 వ పేజీ తరువాయి)

టాడా? ఈ సాధారణ గ్రామపంచాయితీ ఎన్నికలుకూడా ఎంతదూరంపోయేమో అనుకున్నాడు. తనకు తెలియకుండా పేలవమైన చిరునవ్వు చిలికింది తన పెదాలమీద. రఘుపతిగారు ఇంకా అలా వేసుంచున్నారు. రఘుపతి వెళ్ళిపోబోతున్నారు. "ఎందుకు ఈ బెడద" అనిపించింది వేణుగోపాలరావుకు. వెంటనే తండ్రితో "నేను వదులుకుంటున్నాను" అని చెప్పేద్దామనుకున్నాడు. పోబోతున్న తండ్రిని... "నాన్నా" అనిపిలిచాడు వేణుగోపాలరావు మాట్లేడేలోగా మైకు్రబద్దలయ్యేలా అరుస్తోంది రోడ్డుమీద "సోదరులారా...వేణును గెలిపించండి" రఘుపతి వెళ్ళిపోయారు. వేణుగోపాలరావు చెప్పదలుచుకున్న విషయం చెప్పలేకపోయాడు. ఒకమూల ప్రచార సంరంభం, ఒకవైపు ప్రత్యర్థి బెదిరింపు, తండ్రి అయిష్టత. ఈ మూడింట మధ్య నలిగిపోయిన వేణుకు ఏం తోచక వీధినబడి వెంకట్రామయ్యగార్ని కలుసుకున్నాడు. వెంకట్రామయ్యగారు కూకలేసారు "వ్యవహారంలో ఇరుక్కున్నావు ఇప్పుడు. నడుస్తోంది. నడవనీ. ధైర్యంగా ఉండు. ఇప్పుడు వదిలేస్తే సుబ్బారెడ్డి రామన్నల ప్రతాపం చెప్పనలవి ఉండదు.

"అవును" క్షణంలో వేణుగోపాలరావుకు పట్టుదల వచ్చింది. నిజం! తానిప్పుడు మానితే విపరీతార్థాలు తీస్తారు. జరిగిందింతవరకూ ఎలానూ జరిగింది. ముందు కర్తవ్యం ఆలోచించాలి. రామన్న రాకూడదు! ఈమాట అనుకుంటూంటే వేణుగోపాలరావు శరీరం గగుర్పొడిచింది. పౌరుషంతో మొహం కందగడ్డయ్యింది. క్షణంలో మారిపోయాడు. ఏమిటి మరీ ఇదైపోతున్నాను అనుకున్నాడు. మొన్నటితనేనా ఇప్పటితను? తన తండ్రి ఎంత అనుభవంతో అన్నాడు! ఎందుకు తనకింత పట్టుదల? లోకమే అంత. తనేమో, ఈ ఎన్నికలు సాఫీగా జరగాలని అనుకున్నాడు. తనకు ఆ మంచిభావం ఉంటే సరా? ఎదుటి అభ్యర్థికి కూడా ఉండాలిగా. అలాంటిది లేనపుడు తను ఒక్కడు మాత్రము ఏం చేయగలడు?

ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఊరి ప్రజ రెండు పక్షాలయ్యాయి. బళ్ళో కుర్రాడు మొదలు, ముసలమ్మవరకూ వేణు, రామన్నల కబుర్లే. ఎవరు ఎన్నిక అయ్యేది ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు. ఇరుపక్షాల వారికీ ఆశ్రితులు, ప్రోత్సాహకులు, పోషకులు, ఆసాడభూతులు ఉన్నారు. ఇటు, అటూ చెప్పుకోవడానికి సావకాశాలు ఉన్నాయి.

వేణుగోపాలరావుకూడా రంగంలోకి దిగాడు. రాత్రిళ్లు నిద్రలేదు. ఇవే ఆలోచనలు. తాను ఓడిపోతానేమోనని భయంకలిగినప్పుడల్లా అభిమానంతో కుమిలేవాడు. తానే కనక ఓడిపోవడం సంభవిస్తే ఆ ఊరు వదలడం ఖాయం అనుకున్నాడు. జీవిత సమస్యలకు ఈ ఎన్నికలు ఎలా లాక్కువెడతాయో ఇప్పటికయినా అర్థం అయింది వేణుగోపాలరావుకు! ప్రచారం తక్కువ మోతాదులో జరుగుతున్నట్లు అనుకొన్నాడు. స్నేహితులను అదలించాడు. హెచ్చరిక చేసాడు. ఉత్సాహం ఇచ్చిరంగంలోకి త్రోసిన తమకు అశ్రద్ధ పనికి రాదు అన్నాడు. రాత్రిళ్ళనక, పగలనక, ఇంటింటా తిరిగి తనకు మాట దక్కించమని కోరాడు. ఆశ్రయించాడు. వేణు తనలో తానే నవ్వుకున్నాడు. ఏమిటి తను ఇలా దిగజారి పోతున్నాడు? ఎక్కడో చదివిన గుర్తు వేణుగోపాలరావుకు. మానవుడు పతనానికి పోయే క్రిందమెట్టుమీద కాలుపెట్టకూడదు. అది తటస్థిస్తే...చివరవరకూ... అట్టడుగు వెళ్ళిపోతాడు, శిలాగ్రంమీద నుంచి దొర్లి సముద్రపు అడుగుభాగం తాకిన రాతిముక్కలా! అభిమానం చంపుకొని చేయిచాపకూడదేగాని...అది చాచిన రోజున...ఎంతని కొలబద్ద ఉండదు!

రఘుపతిగారు చాలా నిండైన మనిషి అని చెప్పాలి. వేణుగోపాల రావునే చకితుణ్ని చేసింది ఆయన నిండుతనం. ఈ విషయం పట్టనట్టే మసలసాగాడు. ఆయన ముభావాన్ని భరించలేకపోయాడు కూడా!


ఎన్నికలు అయ్యాయి. ఫలితాలు తెలిసాయి. అనుకున్నట్లుగానే వేణుగోపాలరావు నెగాడు. స్నేహితులకు విందు చేశాడు. ఆ ఊరిలో పెద్దపండగగా ఉత్సవం జరిగింది. బ్యాండు మేళాలు ఊరేగాయి. వేణుగోపాలరావు మెడలో చేమంతిదండతో, ఆ ఊరేగింపులో ఠీవిగా ముందుకు నడిచాడు అందరి బలవంతం మీదా. ఇంటింటా ఆగి హారతులు అందుకున్నాడు. తనకు ఇంత గౌరవం ఉందనిగాని, ప్రజ ఇంత ఆదరం చూపుతారనిగాని తాను అనుకోలేదు. ఆ ఊరి ప్రజలో మొత్తానికి సగంపైనే ఆనందించారు. లేకపోతే వేణుగోపాలరావు ఎలా నెగ్గగలుగుతాడు? ఆసాడభూతులు పొగిడారు వేణు చుటూ చేరి. వేణుగోపాలరావు వాళ్లని సంతోషపెట్టాడు. సలాం పెట్టి తుర్రుమన్నారు.

ఆ ఉత్సవాలు ఒక ఎతు. తండ్రి ఒకెత్తు. రఘుపతిగారు విషయమేమీ ఎరగనట్లు ఉన్నాడు. తండ్రితో అన్నాడు వేణుగోపాలరావు, తండ్రి "ఫీలింగ్స్" తెలుసుకోవాలని కోరిక గలిగి, "నేను నెగ్గా నాన్నా" అని.

"విన్నాను." రఘుపతిగారు యీ విషయముపై మాట్లాడడం నచ్చనట్లున్నారు. ఆయన ఎపుడూ కొడుకుతో ఇలా త్రుంచి మాట్లాడి ఎరగడు. తండ్రి తీరు అర్థంచేసుకొని వేణుగోపాలరావు అంతతో ఆపితే బాగుండేది.

"నువ్వెందుకు నన్ను ఇలా బాధ పెడ్తావు నాన్నా! నేనంటే ఇష్టం లేదని చెపితే పోయేదిగా!" తీవ్రంగానూ, బాధగానూ, అన్నాడు వేణుగోపాలరావు. రఘుపతిగారు చాలా మామూలుగా, పొడికళ్ళతో, వేణుగోపాలరావు కళ్ళలోకి చూస్తూ అన్నారు.

"ఎందుకని...? ఎన్నికలో నీకై చేయెత్తలేదనేగా. నువ్వంటే ఇష్టమే. నువ్వు ప్రెసిడెంటుగా ఇష్టం లేదు. నాకిష్టంలేని వస్తువును నేనుమాత్రం సహించగలనా? నువ్వు సహించగలిగావా పోటీవద్దన్న నాన్నను?"

## కండూతి

వేణుగోపాలరావు బాధపడ్డాడు. తాను కూడా అనుకున్నాడు ఈ రొంపిలోకి దిగ కూడదని. కాని పరిస్థితులే దింపాయని అనుకున్నాడు. ఇదే ఎవరితో టయినా అనిఉంటే జాలి పడకపోవడం పోగా, నవ్వుతారు కూడాను. వేణుగోపాలరావు కంఠం పూడి పోయింది తండ్రి కష్టపడుతున్నాడని తెలిసి. గాద్గదస్వరంతో మాటలను తెమ్పుకుంటూ, ఎట్లాగో అవస్థపడి అన్నాడు "క్షమించు నాన్నా! నీ కిష్టంలేని పని చేసాను. ఇంకెప్పుడూ చేయను"

రఘుపతి గారు అన్నారు "క్షమించవలసిన తప్పేమీ చేయలేదు వేణూ! ఏదో ఉత్సాహం అలాఉంటుంది. ఇదికూడా మాడు. అనుభవం ఉండడం మంచిదే. పదవిమీద, పేరుమీద కండూతి పనికిరాదు. అది ఎంతపనైనా చేస్తుంది. నీ, నా, అనే భేదం లేదు దానికి. జరిగిందానికి మథనపడకు. ఒక సలహా — ఖాతరుచేస్తే సంతోషం. ప్రతీవిషయం ఆలోచించి, తర్కించి, మరీ ఒకనిర్ధారణకి రా. పదవిలోఉన్నవాడికి..పదిమందీ చుట్టూ తే పదిమందీ అపుతే అంతా విరోధులే. నీకంటెకి అందరూ చెషవాళ్ళలా తోచడం మంచిది అంటే...ఈఆప్తులన్న వాళ్లు అంతా!"

వేణుగోపాలరావు తాను ప్రెసిడెంటుగా వున్న కాలంలోనే, ఎలాగయినా ఊరుని మరమ్మతు చేయ సంకల్పించాడు. ఊరు ఎంతో వెనకబడి పాతగావుంది. ఎన్నో అవసరాలు కోరుతోంది. నిల్వ చూస్తే తక్కువ. తక్కువే కాదు, లేనే లేదు. మూడుకానుల నిల్వలో వచ్చింది వద్దు పుస్తకం. ఊరికోసం ఏ ఖర్చు చేసేవారో ఒకగురుకూడా మిగల్చకుండా మాయం చేస్తారు. ఏడాదికి ఆరువేలువచ్చే ఆదాయం గల గ్రామం అది. ఏమిటీ మాయ అనుకున్నాడు. దీనికి సమాధానంగా వచ్చిన వెంకట్రామయ్యగారి గలగల నవ్వును అర్థం చేసుకోగలిగాడు వేణుగోపాలరావు.

ఊరిని తీర్చిదిద్దడం మాటలతో కాదు. ఆదాయాన్ని పెంచాలి. పెంచేమార్గాలు అన్వేషించాలి. విరాళాలు ఇస్తేమంచిది. దాతలెవరు? తనతండ్రే అంగీకరించడాయె! తానే లేనపుడు ఇతరుల నెట్లడగగలడు? బాగుంటుందా? ఆదాయాన్ని పెంచడం కోసం, అనువైనమార్గాలను యోచించడానికి సభ్యులను పిలిచి సమావేశపరిచి చర్చిస్తుంటే వాడు. ఇది ఒక కొత్తపద్ధతిగాను, వింతగాను వుంది ఊరికి. సుబ్బారెడ్డి, రామన్నలు 'వెనక గోడవ' సాగిస్తూనే ఉన్నారు. ఒక నిర్ణయానికి వచ్చింది సభ్యసమితి. గ్రామములోపన్నులు వేసి ఆదాయపెంపుదలకృషిని జరపాలని నిర్ణయించారు. ఇంటి పను, బండిపన్ను, సైకిలుపన్ను ఇలాంటిపన్నులెన్నో వేయబడినై. ఇది మరీ విడ్డూరంగా వుంది. ఇది పాలకొల్లా? రాజమండ్రియా? కాకినాడా? అనుకున్నారు అంతా. ఆ పాలెంకు ఉందా? ఈ ఊరుకుందా? ఈ ఆచారం ఎక్కడా చూడలేదన్నారు.

వేణుగోపాలరావు ఈ 'పన్నులవ్యాపారం' అవసరం, ఊరిపెద్దల్ని సమావేశపరిచి విడమర్చి చెప్పాడు. గ్రామాల అవసారాల కయ్యే ఖర్చు, ఆదాయం జతపరచిచెప్పాడు. ఆ పెద్దలకు సౌకర్యాలు బాగా నేడున్నాయి పన్నులే బాగుండలేదు. గ్రామంలో కలకలం బయలుదేరింది. "ఎప్పుడూ ఎరగం...సుబ్బారెడ్డి రామన్నలే నయం!" అన్నారక్కడక్కడ. దూసె ఎప్పుడూ కటికవాణ్ణి నమ్ముతుంద నేసామెత వేణుగోపాలరావుకు తెలియదు పాపం!

లైబ్రరీకని శంకుస్థాపన జరిగింది. గ్రామంలో ఒక సమావేశానికిగాని, ఒక వివాస సభకు గాని, కాలక్షేపానికి గాని, గ్రామానికంతటికీ కలసి "ఇది గ్రామానిది" అని ఒక వసతిఉంటే మంచిదని తలచి అపని మొదలెడితే పంతులు గగ్గోలుపెట్టారు. "అయ్యా! పాఠశాల జీర్ణావస్థలోఉంది. ఇటికలగోడలోని ఇటికలు సగం ఊరిప్రజ వంటింట్లో పొయ్యిల కుపయోగపడుతున్నాయి! పాఠశాలలోని కర్రసామాగ్రి వంటచెరకుక్రింద దకదక విలిచూ అవుతున్నది మనకు తెలియకుండా. దీన్ని శిధిలంగాఉంచి, గ్రంథ పఠనాలయం అవసరం ఏమంత వచ్చింది? దానిపని చూడండి. గ్రంథాల్ని పఠించడానికి అనువుగాఉంటే వసతికంటే, పఠితలను తయారుచేసే నిలయ ప్రాధాన్యత ఎక్కువ" అని తార్కికంగా విడమర్చి చెప్పితే, వేణుగోపాలరావు "అవును" అన్నాడు. లైబ్రరీపని అంతతో ఆఖరు! శంకుస్థాపనలోనే లైబ్రరీ భవనం సమాధి కాబడింది!

ఊళ్ళో దేముడిమాన్యం పదెకరాల సుక్షేత్రం ఉంది. అదంతా పూజారి అనుభవిస్తున్నాడు. దానివలన పంచాయితీకి ఎంతో అదా అనుకున్నాడు. పూజారికి జీతం ఏర్పాటుచేస్తే. పెద్దలంతా తెంపలు వాయించుకున్నారు. "అందుకే చదువుకొన్నవారు అన్ని విధాలా యమయాతన పెడతారని ఊరికే అనలేదు" అనుకున్నారు. తర్వాత ప్రభుత్వ శాఖీమవచ్చినా, పూజారి ఊరు, వాడా వాగుతూనే ఉన్నాడు; వేణుగోపాలరావు తన పొట్టమీద కొట్టాడని.

వేణుగోపాలరావు వినవస్తూనే ఉన్నాడు. ఈ విషయాలన్నీ. తా వేది చేసినా ఎదురుతిరుగుతోంది. రోడ్డు వేయించడానికి ప్రయత్నం చేయబోతే..."తాతల నాడు రోడ్డు ఉందా? వాళ్ళు ప్రయాణాలు చేయలేదా?" అంటారు.

వేణుగోపాలరావు చెరువులోని 'చేపల పాట' పెట్టాడు. రైతుజనాన్ని కూడదీసుకొని సుబ్బారెడ్డి, రామన్నలు పాటస్థలం దగ్గర పేచీ పెట్టారు. దానికి వేణుగోపాలరావు అనునయంగా చెప్పబోయాడు. వేణుగోపాలరావు మాటలను వినిపించుకోకుండా సుబ్బారెడ్డి అందుకున్నాడు— "తాతల నాటినుంచి వస్తున్న ఆచారాన్ని మంటగలపడం మీరు నేర్చారుగానీ ఎవ్వరు


## తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా యీ వ్యాధి తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిబ్బందించకుండుట, వడుములో నొప్పి, చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. మూత్రములో వంచదార, పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము. 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర: 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము,
Venus Research Laboratory (A. P. W.)
P. O. Box No. 587, Calcutt

నేర్వలేదు. ఇదివరకు ప్రెసిడెంట్లు చేసినవారున్నారు."

"అది కాదు."

"ఏదీకాదు గోపాలరావుగారూ! ప్రతీదానిమీదా పన్నే! జాటు పన్నెయ్యండి, ఆ దేవుడో వేసేవాడంట. మీ ఖర్చు డా కావలితే భాగం పెడాం చర్లోని చేపల్ని," తోక్కుడున్న పదిమంది ఘొల్లుమన్నారు.

చివాకుగా ఇంటికివచ్చాడు వేణుగోపాలరావు. వెంకట్రామయ్యగారు గలగల నవ్వుతూ "అర్థమయ్యింది. నీకు తెలియదు తిమ్మిని బొమ్మిని చేయకు. ఉన్నది ఉంచు. ఉన్నావా, లేవా? అనిపించుకో. దీనికి 'ఖ్లో' ఇంతే!"

వేణుగోపాలరావు మగతగా కుర్చీమీద కూలబడ్డాడు. రేడియో తిప్పాడు.

"మన దేశంలో ఎక్కువభాగం గ్రామాలు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఎక్కువ. గ్రామాల్లో, ఇంకా, మన ప్రాచీన నాగరికత ఉట్టిపడుతుంది. ప్రజలు శాంతి స్వభావులు. తెలివితక్కువలు. అడితప్పనివారు. నాయకుని మాట జవదాటరు...మన గ్రామాలు అన్నపూర్ణాన్ని...." గమ్మత వేణుగోపాలరావు తూలుతూవెళ్ళి రేడియోని కసిగాకట్టేశాడు. "అంతా వట్టిది. పట్టుతెరలు" అనుకున్నాడు.

అట్రే వెంకట్రామయ్యగార్ని కలుసుకొని "నేను రాజీనామాను ఇస్తున్నాను" అన్న వేణుగోపాలరావును చూచి వెంకట్రామయ్యగారు పెద్దపెట్టున నవ్వాడు "ఏ జాడి తిరక్కుండానే సింహాసం వెంతిందా! నీకు పడదు ఈరంగం. వదిలెయ్యి. చూశావుగా. నీవు కిరకుండూతికాదు. కిరీకండూతికి ఉవని ఎంతో విలువైంది. సరే అయితే-అలాగే చేయి," అన్నారు.

మర్నాడుదయమే విషయం విన్న రఘుపతి, కొడుకునుచూచి సాదరంగా, చిరునవ్వునవ్వాడు. అందులో ఎంతో అర్థం ఉంది అని ఇప్పటికీ అనుకుంటాడు వేణుగోపాలరావు. ★

---

# రాధ

(23-వ పేజీ తరువాయి)

టిలో భాస్కరానికి కనికన్పించలేదు.

"అన్నాయ్...నాన్న పెద్దవాడయ్యారు. అమ్మలేదు...తమ్ముడు చిన్నవాడు; యింకా కెవ్వర్రైనా. చదువుతున్నా ఫీజులభారం వదలిపెట్టి వాళ్ళపోషణభారాన్ని తలమీదవేసికోవాల్సివచ్చింది. ఏంచేయను హాస్టలులో నాటకానికి తరువాయుంది—నలుగురు ఈనూరాన్ని వార్షించరని నాకు తెలుసు - అయినా నా జీవితలక్ష్యం నాన్నను పోషించటం-తమ్ముణ్ణి పైకి తీసికొని రావటం....అందుకే నాలక్షం వైపు బయలుదేరాను......ఎన్నో అవస్థలు పడ్డాను. నలుగురు నవ్వారు, ఆటవస్తువుగా వినోదంగా చూచారు...... నిగ్రహాన్ని ఆరాధిస్తూ జీవితాన్ని గడుపుకొంటున్నాను....కాని నీలాంటివారు కొందరైనా గుర్తించారు......అదే చాలు" రాధ పాడిగా నవ్వింది. ఆ నవ్వులో దాగి వున్నాయి అగ్ని గోళాలు - వాడిపోయిన ఆ నవ్వులో కలసివుంది రాధమ్మ బ్రతుకు.

రాధ త్యాగధని...ఆమె మహదాశయం యెంతటి పవిత్రమైంది? ఎందుకో భాస్కరం మనస్సులో నమస్కరించాడు —రాధకు.

రైలుస్టేషన్ వచ్చింది. రాధ వెళ్ళిపోయింది.

* * *

రాధను రైలు ఎక్కించి వెనక్కి తిరిగాడు. ఏదో హృదయభారం భాస్కరాన్ని బాధించింది, రాధలాంటి అనాధ లెంతమంది యీ సమాజపు దురహంకారానికి నలిగిపోతున్నారో!

అనుభవాలనే అశ్రుకణాలు రాలిపోయాయి భాస్కరం నేత్రాలనుండి!

పాలెం చేరిన భాస్కరం పువ్వెత్తుగా తనపై లేచిన విమర్శనా గాలిదుమారానికి రాధనోసారి మనస్సులో తలచుకొని మౌనంగా వుండిపోయాడు.

'రాధ కులాసాగా వెళ్ళిందాండి' శారద అడిగింది.

రాధ—తుణతుణా నా లోకం అపస్వరాల సందిస్తూ వికిలిగా వెక్కిరించి వేలెట్టి చూపెడుతూ తన్న పహాస్యం చేస్తున్నా తన లక్ష్యం వైపే సాగిపోతూన్న రాధ....భాస్కరానికి జీవితమంటే యిది అని చూపించింది.

రాధను తవర్థం చేసికొన్నాడు. రాధ తన్నర్థం చేసికొంది. రాధను అసను యెవరలా అపార్థం చేసికొన్నా శారద అర్థం చేసికొంది. భాస్కరానికదే తృప్తి.

సెలవు రద్దుచేసికొని భాస్కరం వెళ్ళిపోయాడు కళాశాలకు. ★

---

# వనితావాణి

(40-వ పేజీ తరువాయి)

యోక్తన్ను మొదలయినవి మచ్చుకైనా కనిపించవు.

శ్రీమతి లీలగారు అలంకరించుకున్నా ఫరవాలేదు అని రాశారు. వెక్కిరించి వేళాకోళాలుచేసే వారు అన్ని చోట్లా వున్నారు. కాకపోతే మన వయిపులాగ విడ్డూరంగా చూడటం, వెంటబడి గోలచేయడం, కాకిమీద పిల్లిమీద పెట్టి మాటలు విసరటం చెయ్యకపోయినా మన వెనక ముసిముసి నవ్వులు, హేళనలు తప్పవు. మనముందు అనరు. అదొక్కటే నయం.

మిగతా వాటి సంగతెలావున్నా మన విద్యార్థినులు ఇక్కడి విద్యార్థినులను చూచి నేర్చుకోవలసినది ఎంతయినావున్నది. అట్లా నేర్చుకు ప్రవర్తించిననాడు మన నెవరూ వెంటనంటి గోలచేయరు. ★

—గాయత్రీదేవి, కలకత్తా]

---

సుప్రఖ్యాత "ఏనుగు" మార్కు నెం 1 సాదా, సువాసన ముక్కుపొడికి ప్రతిచోట ఏజెంట్లు కావలెను వివరములకు: ఎం కె.ఓకంపెనీ(స్థాపితం; 1925) 55 ఏ వి అయ్యర్ వీధి, మదరాసు-1.

మీ బిడ్డకు
చంటి పిల్లల జబ్బులు లేకుండా ఉన్నదా?

వాతముచేత కాళ్లు చేతులు కొట్టుకొనుట, పిత్తము, కడుపు ఉబ్బరము, నొప్పివంటివి ఏమీ లేవుకదా! పెరీరావారి గ్రైపెండ్ బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును. చంటి పిల్లల జబ్బులు లేకుండా మీ బిడ్డను దీర్ఘాయువుతో ఆరోగ్యవంతంగా చేయగలదని పరిశోధింపబడి కనుగొన్న నివారిణి.

Gripend
గ్రైపెండ్
బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును.

విల్ఫ్రెడ్ పెరీరా
ప్రైవేట్ లిమిటెడ్
ఔషధాల తయారీదారులు
మద్రాసు-7

శాశ్వత దేశమంతటా స్టాకిస్టులు కావలెను
WPZ-1 TG